పద్మశాలి రాష్ట్ర సాహిత్య విభాగం చైర్మన్‌గా శ్రీకాంత్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర సాహిత్య, సాంస్కృతిక విభాగం చైర్మన్‌గా డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని నారాయణగూడలో పద్మశాలి భవనంలో జరిగిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకరరావు చేత నియామకపత్రాన్ని అందుకున్నారు. అనంతరం భీంపల్లి శ్రీకాంత్ రచించిన "తెలంగాణ బాపూజీ, పద్మశాలి మొగ్గలు" మొగ్గల కవితాసంపుటాలను శాసనమండలి సభ్యులు ఎల్.రమణ, వరంగల్ మేయర్ గుండు సుధారాణిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి తదితరులు పాల్గొన్నారు. భీంపల్లి నియామకం పట్ల జిల్లా పద్మశాలి సంఘం, పట్టణ పద్మశాలి సంఘం, జిల్లా టీపోపా, తదితర సంఘాలం హర్షం వ్యక్తం చేశాయి.



సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ- వనపర్తి

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 60 వేల చెక్కును బాధిత కుటుంబానికి సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పార్టీ కార్యాలయంలో ఆదివారం అందజేశారు. కంచిరావుపల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్ ప్రమాదానికి గురయ్యాడు. అతడికి వైద్యఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 60 వేల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశా రు.



రుణమాఫీ ఏదీ..?

- లక్ష రూపాయల మాఫీ 25 వేలకే పరిమితం
- మిత్తికి చాలని సహాయం
- మాఫీ కోసం ఎదురు చూస్తే రెండింతలైనా అప్పు
- కష్టాల్లో రైతులు



నవ తెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గిట్టుబాటు గాని సాగుతో అప్పుల్లో కూరుకుపోయిన రైతులకోసం తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించింది. ప్రైవేట్ అప్పుల నుంచి ఉపశమనం లబిస్తుందని రైతులు ఆశపడ్డారు. 2014లో జరిగిన ఎన్నికల్లో మాఫీ ప్రకటించి నాలుగు సంవత్సరాలు కాలయాపన చేశారు. లక్ష రూపాయల రుణానికి మాఫీ వస్తుందని ఆశపడిన రైతులు బ్యాంకులకు కిస్తులు చెల్లించడం మానేశారు. దశలవారీగా రుణమాఫీ అంటూ మెలిక పెట్టడంతో ఐదేళ్లకు లక్ష రూపాయలు మాఫీ చేసినప్పటికీ మిత్తికే సరిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. 2018లో మరోసారి మాఫీ ప్రకటించారు. నాలుగేళ్ళ పూర్తయిన రుణమాఫీ కేవలం రూ. 25 వల వరకు పరిమితమైంది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రూ. లక్షా మాఫీ చేస్తామని మ్యానిఫెస్టోలో వెల్లడి..

ఎన్నికల ముందు వివిధ వాగ్దానాలు ఇచ్చి ఎన్నికల్లో గెలవగానే హామీలను గాలికి వదిలే యడం పాలకులకు పరిపాటిగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లో రూ. లక్షా వరకు రుణమాఫీ చేస్తామ ని ప్రకటించారు. ఒకే దఫా కాకుండా దశలవారీగా రుణమాఫీ చేయడంతో రూ. లక్షా అసలుకు నాలుగేళ్లలో మరో లక్ష మిత్తి అయింది. బ్యాంకుల విషయంలో రైతులు డిఫాల్ట్‌గా మారారు. దీంతో రైతులపై నమ్మకం కోల్పోయి రుణాలు సక్రమంగా ఇవ్వడం మానేశారు.

2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభు త్వం మరోసారి రుణమాఫీని ప్రకటించింది. రూ. లక్షావరకు రైతు రుణాలను మాఫీ చేస్తామని దశలవారీగా అమలు చేస్తామని తెలిపింది. చెప్పిన వివరాల ప్రకారం నాలుగేళ్లలో రుణమాఫీ పూర్తి కావాల్సి ఉంది. రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్స రాలు పూర్తయిన ఇప్పటి వరకు రూ. 25వేలలోపు అప్పుల వారికే రుణమాఫీ అయింది. రూ. లక్షా రుణమాఫీ సకాలంలో జరగకపోవడంతో మిత్తి రెట్టింపు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 4లక్షల మంది రైతులు రెండుకోట్ల వరకు అప్పులు ఉన్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి దాదాపు నాలుగేళ్ల గడిచింది. అయినా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న తెలంగాణలో ఇప్పట్లో రుణమాఫీ నిధులు విడుదలచేయడం కష్టంగా మారింది. కేంద్రం సహకరించకపోతే రుణ మాఫీకి మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు విశ్లేషకులు.

పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి



ప్రభుత్వం 2018లో లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు 25 వేలలోపు రుణాలు ఉన్న వారికి మాత్రమే మాఫీచేశా రు. మిగతావారికీ రుణమాఫీ చేయలేదు. పంట రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు ప్రైవేట్, అప్పులు చేస్తూ వ్యవసాయం సాగు చేసుకుంటు న్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రుణమాఫీ ప్రకటిం చాలని కోరు తున్నాం.

– రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాగర్ కర్నూల్

మూఢనమ్మకాలను నమ్మొద్దు

- సీపీఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు



నవతెలంగాణ -వనపర్తి

ప్రజలు మూఢ నమ్మకాలను నమ్మొద్దని సీపీఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీపీఎం పట్టణ పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులను కార్యదర్శి డి కురుమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ఆయన 'శాస్త్రీయ ఆలోచన' అంశంపై బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నిరూపణకు నిలబడని ఎలాంటి మూఢనమ్మకా లనైనా వ్యతిరేకించాలని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చాక విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గుడుపు కుంటోందని విమర్శించారు. దేశ సంపదను అదానీ, అంబానీలాంటి సంపన్నులకు దోచిపెట్టడమే కాకుండా టాప్‌టెన్ నుంచి కిందకు పడిపోతే వారికి రాయితీలు ఇచ్చి వారిని టాప్ టెన్ లోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. మతోన్మాద బీజేపీని ఓడించి దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. సీపీఎం పట్టణ కమిటీ సభ్యుడు గంధం మదన్, పరమేశ్వరచారి, గంధం గట్టయ్య, నందిమల్ల రాములు, బీసన్న, జి బాలస్వామి, మహేష్, మద్దిలేటి పాల్గొన్నారు.

పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లాలో ప్రజలకు నిత్యం సేవ చేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్లు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మిడ్జిల్ మండలంలోని రాయినిపేట్, బోయినిపల్లి, మిడ్జిల్, కొత్తపల్లి, ఆలూరు, కొత్తూరు, మన్ననూర్ తదితర గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్స్ ను కలిసి వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని, కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ప్రమాద బీమా, ఆరోగ్య భీమా సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల సబ్బులు, నూనె, గ్లౌసులు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2023 మేడే(మే 1 నుంచి 7వ తేదీ వరకు) వారోత్సవాలు జలపాలని, సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. ప్రతి గ్రామంలో మేడే జెండాలను ఎగురవేసి కార్మికులు అన్ని రకాల హక్కులు, సౌకర్యాల సాధనకై ప్రతినభూనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మండల కన్వీనర్ డి. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడే వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ- మిడ్జిల్

మండల కేంద్రంలో సోమవారం యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సీఈవో బాల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరిధ్యానం కొనుగోలు కేం ద్రాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీపీ సుదర్శన్ జెడ్పీటీసీ, శశి రేఖ బాలు హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని అన్నిగ్రామాల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొనాలని తెలిపారు.

బసవేశ్వరుడి ఆశయాలు నేటికీ ఆచరణీయం

- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన భారతీయ దార్శనికుడు, నాటి కాలం ప్రజా నాయకుడు బసవేశ్వరుడని మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. ఆదివారం బసవేశ్వర జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్టులో ఉన్న శ్రీ బసవేశ్వర విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బసవేశ్వర స్వామి సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అన్నారు. లింగాయత ధర్మం స్థాపించారని, చిన్న వయసులోనే శైవ పురాణ గాథలను అవగతం చేసుకొని, రాజ్యపాలనలో ప్రధాన భూమిక నిర్వహిస్తూ వచన సాహిత్యంతో ప్రజలందరినీ కులమతాలకతీతంగా ఏకం చేశారన్నారు. ప్రతిఒక్కరు బసవేశ్వరుని ఆశయాలకు అనుగుణంగా నడుచు కోవాలని, ఆ మహనీయుడు చూపించిన దారిలో అందరూ పయనించాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగీత నాటక రంగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్ కట్టా రవికిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, పార్టీ నాయకులు కేఎస్ రవికుమార్, విటల్ రెడ్డి, తిరుమల వెంకటేష్, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, జిల్లా వీరశైవ సమాజం నాయకులు వజ్ర లింగం, పోకల శివు డు శంకర్ లింగం, కొండా శరవణ్ణ, పోకల నాగభూషణం, శ్రీశైలం పాల్గొన్నారు.

వనపర్తి: మహాత్మా బసవేశ్వరుడి ఆలోచన విధానాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకుని ముందుకు సాగాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఆదివారం మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా ఐడీవోసీలో ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల రహిత సమాజ స్థాపనకు కృషి చేసిన వ్యక్తి బసవేశ్వరుడని కొనియాడారు. బసవేశ్వరుడి బోధనలు ఎప్పటికీ ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు. అదేవిధంగాజిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆదివారం బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. టీజేఏసీ ఆధ్వర్యం లో రాజారాం ప్రకాష్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారి అనిల్ ప్రకాష్, తాసిల్దార్ రాజేందర్‌గౌడ్, వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు భాగ్యరాజు , ఉపాధ్యక్షుడు ఉల్లెం సంతోష్ వాలె, నవీన్ కుమార్, గాజుల శరత్, ప్రధాన కార్యదర్శి శరభలింగం, కో–శాధికారి విజయ్‌కుమార్, వీరశైవ లింగా యత్, పెద్దలు రవికుమార్, నాగిశెట్టి, మల్లికార్జున్, శివప్రసాద్, మండల దేవన్ననాయుడు, వీరసేవ లింగాయత్ సంఘం పట్టణ అధ్యక్షుడు మహేశ్వరం, మల్లికార్జునయ్య శివప్రసాద్, విశ్వనాథం, వీరభద్రయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజనగరం రాజేష్, ముదిరాజ్ సం ఘం జిల్లా నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు: పట్టణంలో బసవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించా రు. పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో వీరశైవ లింగాయత్ సంఘం అధ్య క్షుడు సిద్ధం నాగరాజు బసవ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మన పట్టణంలో బసవేశ్వరుడి విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని సంఘం సభ్యులకు తెలిపా రు. ఈ కార్యక్రమంలో జంగం శివయ్య, నాగ మల్లయ్య, నరేం దర్, ఉమా మహేశ్వరం, రాజశేఖర్, బసవరాజ్ పాల్గొన్నారు.



పెబ్బేరులో..



వనపర్తిలో..

భారతీయులందరినీ కలిపింది సంస్కృతం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

భారతీయులందరికీ కలిపేది సంస్కృతం ఒకటేనని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాం డెంట్ విజేత వెంకట్రెడ్డి అన్నారు. ఆదివారం సంస్కృత భారతి రామకృష్ణ సేవ సమితి పాలమూరు జిల్లా ఆధ్వర్యంలో స్థానిక శ్రీ రామ కృష్ణ సేవా సమితి వెంకటేశ్వర కాలనీ పాలమూరులో మూడురోజుల శిక్షణ శిబిర ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన అయన మాట్లా డు తూ.. సంస్కృత భాష భారతీయ సనాతన ధర్మానికి మూల సాధనమని భారతీయులందరినీ కలిపి ఉంచేది సంస్కృత భాషని తెలిపారు. ముఖ్యఅతిథిగా సంస్కృత భారతి కో–శాధికారిలి అడ్వకేట్ మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ.. సంస్కృత భారతి గత40 సంవత్సరాలుగా సంస్కృత భాషను జనభాషగా వ్యవహారభాషగా చేయాలని అన్నారు. రామ కృష్ణ సేవసమితి జిల్లా కార్య దర్శి రాజ మల్లేష్ మాట్లాడుతూ.. సంస్కృతం నిరంతరగంగా ప్రవాహం లాంటిదని దాంట్లో మనమందరం స్నానం ఆచరించి పవిత్రులు కాగలరని తెలిపారు. రావూరి సూర్య నారాయణరావు, ప్రతినిధులు మలిశెట్టినాగరాజు, పల్లె యాదయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కేశవులు, నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఐకేపీ, వీవోఏల సమస్యలను పరిష్కరించాలి

వనపర్తి రూరల్: వీవోఏలు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి ఏడోరోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ నాగనమోని చెన్న రాములు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వీవోఏలకు గుర్తించి సెర్ప్ ఉద్యోగులుగా ప్రకటించాలని కనీస వేతనం నెలకు ర. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వీవోఏలతో ఫోన్లో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో తమ పార్టీ శ్రేణులు మద్దతు తెలుపుతారని తమ యొక్క సమస్య పరిష్కరించాలని సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఆత్మకూరు: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఐకేపీ కార్యాలయం ఎదుట ఆరు రోజులుగా నిర్వహిస్తున్న వీవోఏల సమ్మె ఆదివారానికి ఏడో రోజుకుచేరింది. ఈ సం దర్భం గా సమ్మె ప్రదేశంలో కబడ్డీ ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ఉద్యోగ భద్రత కల్పిం చాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, బాలస్వామి, పద్మ, రాజేశ్వరి, పల్లవి, రవి, శ్వేత, మాధురి పాల్గొన్నారు.

యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- పెబ్బేరు

పట్టణంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఆదివారం గ్రామ పెద్దల సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తొండ వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా తొండ మన్యం, నందిపేట నాగేష్, మేకల వెంకటస్వామి, వైనమోని బలరాం, ప్రధాన కార్యదర్శి ఏ ఆర్. నాగరాజు, సహాయ కార్యదర్శులు చింతలరామకృష్ణ, కుర్వ మహేష్, వైనమోని మద్దిలేటి, కేస్వామి, కో–శాధికారిజి ఎం ఎల్లస్వామి, కమిటీ సభ్యులుగా బాబురావు, తొండ జగదీష్, బత్తుల రాజశేఖర్, గుడిసె గట్టు, వైనమోను ఉమా శంకర్, జుర్రు కిరణ్, మేకల పరుశరాముడు, తిరుపతి, బత్తుల శివ, తొండ సురేష్, వెం కటరాముడు, బీరయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పాలిటీ వైస్ చైర్మన్ కరస్వామి, మేకల సుమతిఎల్లయ్య గుడిసె పద్మవేణు, సరిత వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అభిమాన్యురెడ్డి జన్మదినం

రాజాపూర్ : పార్టీ యువనేత చించొడ్ అభిమాన్యు రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం రాయికల్ టోల్ ప్లాజా వద్ద భారీ ఎత్తున బీఆర్ఎస్, యువ సేన నాయకులు, అభిమానులు చేరుకొని పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం రాయికల్ టోల్ గేట్ నుంచి డీజేతో బైక్, కార్ల ర్యాలీ బాలానగర్ చౌరస్తాలో బాలానగర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు గజామాల తో స్వాగతం పలికారు. శాలువాలతో సన్మానించి బాలానగర్ చౌరస్తాలో భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద్దయ్యపల్లి గెట్ వద్ద సేవలాల్ శ్రీనివాస్ నాయక్ ఏర్పాటు చేసిన గజామాలతో సన్మానించి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి గూడ స్టేజి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రంగారెడ్డి గూడ స్టేజి వద్ద జెడ్పీటీసీ మోహన్ నాయక్, సింగమ్మ గూడ సర్పంచ్ చాందీ నర్సింహా నాయక్ ఏర్పాటు చేసిన కేక్ కట్టింగ్‌లో పాల్గొన్నారు. రాజాపూర్ మండల్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, యు వనేత అభిమాన్యురెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మారెడ్డి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆటో యూనియన్, కుర్వ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. యువనేత జన్మదిన సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 296మంది రక్తదానం చేశారు. అనంతరం రేణుక దేవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అభిమాన్యురెడ్డి జన్మదిన సంద ర్భంగా దివ్యంగులకు 25 స్కూటీలను దివ్యంగులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్చర్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలానగర్: ఎంపీటీసీ చించోడు అభిమాన్యురెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండ లంలోని కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఫరూక్‌నగర్ మండలం రాయికల్ టోల్గెట్ నుంచి దాదాపు రెండువందల బైక్ ర్యాలీ నిర్వహించారు. డీజే ఏర్పాటు చేయడంతో భారీగా ట్రాఫిక్‌కు అంతరా యం కలిగింది. బాలానగర్లో భారీ గజమాలతో టీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనంతరం బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైనా జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అభిమాన్యురెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. నిరుపేద వికలాంగులకు త్రీ వీలర్ కుట్టీలను పంపిణీ చేశారు.



బాలానగర్‌లో..



రాజాపూర్‌లో..

బీఎస్పీలో పలువురు చేరిక



నవతెలంగాణ -వనపర్తి రూరల్

మండల పరిధిలోని క్రిష్ణగిరిలో ఆదివారం గ్రామ రైతులు పలువురు బీఎస్పీ ఆలోచన విధానాలకు అనుగుణంగా అసెంబ్లీ ఇన్‌చార్జి నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు గణపురం కృష్ణ హాజరై ఆయన మాట్లాడుతూ.. దొరల దోపిడీ రాజ్యం పోవాలంటే పల్లె పల్లెలోన పేదల బతుకులు మారాలని గ్రామాల్లో బహుజన రాజ్యం రావాలని బీఎస్పీతోనే సాధ్యమ వుతుందని అన్నారు. ఈ సందర్భంగా బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 20మందితో బూత్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. అధ్యక్షుడిగా చింతకుంట మాసన్న, ఉపాధ్యక్షుడు రంగాపురం రాములు, ప్రధాన కార్యదర్శి మిద్దెల లాలయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాకి నాగన్న, సురేందర్‌గౌడ్, విద్దెల అబ్దుల్లా, నాయకులు కాటిక కురుమయ్య మండ్ల బండలయ్య పాల్గొన్నారు.

జ్ఞాన ప్రధాయని 'పుస్తకం'

- సాహితి కళావేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్

ఆత్మకూరు : పుస్తకం జ్ఞానప్రదాయాని అని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం ప్రపంచ పుస్తక దినోత్సవ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో అమరచింత, ఆత్మకూరు మండలాలకు చెందిన పుస్తక కవులు ,రచయితలను తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు తెలుగు తిరుమలేష్, రామకృష్ణ, రపరమేశ్వర్‌ను సన్మానించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకం హస్తభూషణం ,పుస్తక పఠనంతో జ్ఞాన సమాపార్జన కలుగుతుందని అన్నారు. ప్రత్యేక పుస్తక పఠనం వల్ల ధ్యానం కలుగుతుందని, రచనలతో ప్రాచీన గ్రంథాలలో పటించి, మంచి రచనలు భావితరాలకు అందేలా చూడాలని సాహితీ ప్రియులను, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ,డీ రాములు, బైరోజి చంద్రశేఖర్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.



ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి కృషిచేస్తా

- ఎమ్మెల్యే మర్రి జనార్ధ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తాని ఎమ్మెల్యే మర్రి జనార్ధ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలుగు ముదిరాజ్‌ల సమ్మేళనం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెబ్బేటి మల్లికార్జున్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే స్థలాన్ని పరిశీలించి, అవసరమైన నిధులు కేటాయించి ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేసేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు పాలమూరు జిల్లా ప్రజలను హైదరాబాద్ అడ్డా కూలీలుగా మార్చారని రాష్ట్ర వచ్చిన తర్వాత పాలమూరు సుభిక్షంగా మారిందని ఆయన అన్నారు. తాను చేసిన అభివృద్ధి రాబోయే తరాలు గుర్తుంచుకోవాల్సి అవసరం ఉందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బీసీ గణన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. వందకు వందశాతం భవనం నిర్మించి తీరుతానని గతంలో మాదిరిగానే ముదిరాజ్‌లు తనకు అన్నిరకాల సహకరించాలని ఆయన కోరారు. సమ్మేళనంలో సీనియర్ జర్నలిస్టు యాదగిరి, మార్కెట్ చైర్మన్ కిరణ్, రమేష్, మల్లయ్య, లింగయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నవతెలంగాణ-గండీడ్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలో నిరంగారెడ్డిపల్లి శివారులో బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. ఎస్సై సైద య్య కథ నం ప్రకారం.. సిద్దిపేట జిల్లా గౌరారంకు చెందిన అభిలాష్, మంచి ర్యాల జిల్లా నాగంపేట గ్రామానికి చెందిన పన్నాల రాకేష్ ఇద్దరు కలిసిగత రెండు నెలలుగా మండలంలోని భారత్ గ్యాస్‌లో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నా రు. శనివారం రాత్రి పని నిమిత్తం కోస్గికి తన ద్విచక్ర వాహనంపై అభిలాష్, రాకేష్‌ను వెనక కూర్చోబెట్టుకొని అతివేగంగా రాత్రి 11:40 ప్రాంతంలో రంగా రెడ్డిపల్లి బ్రిడ్జి మలుపు వద్ద బైకును అదుపు చేయలేక బ్రిడ్జి కింద పడిపోయా డు. అభిలాష్ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. రాకేష్ తలకు బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
2 సోమవారం 24 ఏప్రిల్ 2023

నేడు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ ఆధ్వర్యంలో ధర్నా

నారాయణపేటటౌన్ : రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా.. ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథ డివిజన్ నాయకులు కే. కాశీనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఎనిమిదిన్నర సంవత్సరాలలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు. చాలామందికి రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

క్రికెట్ కిట్టు అందజేత



ఊట్కూర్ : తెలంగాణ క్రికెట్ టీమ్ అండర్ -16 కు ఎంపికైన మండల ంలోని బిజ్వార్ గ్రామానికి చెందిన క్రీడాకారుడు ఉప్పు ప్రణీత్‌కు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య క్రికెట్ కిట్టు అందజేసి శాలువాతో సన్మానించి అభినంచారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర, జాతీయ స్థాయి లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు. ఆటతో పాటు చదువు పై శ్రద్ధ కనబర్చి గొప్ప స్థాయికి ఎదుగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డీ.కృష్ణయ్య హెచ్. నర్సింహా, నరేంద్ర సాగర్, రాఘవేంద్ర, తిరుపతి, కుర్మన్న ఆంజనేయులు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పీ. జయలక్ష్మి



ధరూర్ : కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పీ. జయలక్ష్మి అన్నారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికా రంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గంపై దాడి తీవ్రం చేసిందని ఆరో పించారు. దేశంలో కొందరూ పెట్టుబడుదారుల స్వలాభం కోసం దేశ సంపదను కార్మిక వర్గ శ్రమను దోచిపెడుతుందని విమర్శించారు. ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయకుండా కులం, మతం, ప్రాంతం, జాతీయత పేరుమీద విచిన్నం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తూ.. కట్టు బానిసలు చేసి పెట్టుబడుదారి వర్గానికి దోచుకునే విధంగా సులభదానం చేసిందన్నారు. చీకాగో నగర మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను 12 గంటలకు పెంచిందని సమ్మె చేసే హక్కు లేకుండా చేసిందని, కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత ఇవేవీ లేకుండా చేసిందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో స్కీంలకు బడ్జెట్ మొత్తం తగ్గించి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయం,ఉపాధి హామీ చట్టానికి నిధుల్లో కోత పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ ,డీజిల్, వంట గ్యాస్ ,నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్య ప్రజలపై పెను భారం మోపిందని అన్నారు. పెట్టుబడుదారులకు పన్నులు తగ్గించి జీఎస్టీ పేరుతో సామాన్య ప్రజల పై పెను భారం మోపుతుందనిఅన్నారు. భవిష్యత్‌లో మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణతో పాటు రాజ్యాంగాన్ని దేశాన్ని కాపాడుకోవడానికి కార్మిక వర్గం పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ , జిల్లా ఆఫీసు బేరర్స్ ఈమెలమ్మ బీ. నరసింహ, బీ. రాములు, అంజి, కే నర్సింలు , వెంకటేశ్వర్లు , లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

'చిన్నారి' ని అభినందించిన కలెక్టర్



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాకి చెందిన ఐదున్నర సంవత్సరాల చిన్నారి "తన్విక" "నాలు గున్నర" నిమిషాల్లో 20 టేబుల్స్ చెప్పి రికార్డు సృష్టిం చింది. జోగులాంబ గద్వాల జిల్లాకు పేరు సాధించి " ఖుషి టీవీ లో ఇంటర్వ్యూకు సెలెక్ట్ కావడ ంపట్ల జోగు లాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తన్వికను అభినంది ంచారు. తన్విక యూట్యూబ్ ఛానల్ తెలంగాణ తన్విక అని సబ్స్క్రైబ్ చేసుకోవాలని కోరారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యాలకు ఖండన

ధరూర్ : ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను గద్వాల జిల్లా బీజేపీ కిషన్ మోర్చా అధ్యక్షులు ఆర్కే కుశ ఖండించారు. ఆదివారం ఆయన జోగులాంబ గద్వాల జిల్లా, కేటి దొడ్డి మండలం,చింతలకుంట గ్రామం లోని ఆయన స్వగృహంలో ఆయన మా ట్లాడుతూ ఓటుకు నోటు కేసులో అడ్డంగా బుక్కైన రేవంత్ రెడ్డి అలా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై కాం గ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈటలపై కాంగ్రెస్‌లోని రేవంత్ రెడ్డి వర్గం ఎందుకలా చేస్తున్నారో ఆ పార్టీలోని ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. బీఆర్ఎస్‌తో కాంగ్రెస్‌కు ఎలాంటి బంధం ఉందో రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్తే తెలుస్తుందని సూచించారు.

రేపటి నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయండి

వీపనగండ్ల : టీఎస్ పీఎస్సీ ప్రశ్నాపత్రం లీక్‌కు నిరసనగా మహబూబ్నగర్ పట్టణంలో మంగళవారం నిర్వహించే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వనపర్తి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మహేష్‌యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. టీఎస్ పీఎస్సీ ప్రశ్నాపత్రాలు లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి కేటీఆర్‌ను మంత్రివర్గం నుంచి భర్త రఫ్ చేయాలన్నారు. పేపర్ లీక్ కారణంగా నష్టపోయిన అభ్యర్థులకు లక్ష నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లీక్‌కు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న నిరుద్యోగ మార్చ్‌కు జిల్లాలోని నిరుద్యోగ యువకులు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో నీటి వసతి



మరికల్ : మండల కేంద్రంలో ఆదివారం గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులకు , తల్లిదండ్రులకు బీఎస్పీ ఆధ్వర్యంలో నీటి వసతి ఏర్పాటు చేశారు. అనంతరం బహుజన సమాజ్ పార్టీ నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు కనీస వసతులు కల్పించని ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణలో విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని అన్నారు. విద్యాశాఖ పేరుతో వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం నీటి వసతి కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. బంగారు తెలంగాణ పేరుతో సీఎం కేసీఆర్ రాజకీయ ఆర్భాటాలకు వందల కోట్లప్రజల సొమ్ము ఖర్చు పెడుతూ, రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు,పేదల జీవితాలను మార్చే పార్టీ కేవలం బీఎస్పీ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, జిల్లా ఇన్‌చార్జి వెంకటేష్ ముదిరాజ్, బీఎస్పీ మక్తల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కేవీ నర్సింహా, బీఎస్పీ నాయకులు, వెంకట్ రాములు, గుండు వెంకటేష్, అశోక్, నరసింహా, కృష్ణ పుత్ర కుమార్, బాలచందర్, డీ. ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

యువక మండలి ఆధ్వర్యంలో

మరికల్ సాంఘిక గిరిజన వెనకబడిన సంక్షేమ సాధారణ గురుకులలో ఐదో తరగతి ప్రవేశా పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులను యువక మండలి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చౌరస్తా నుంచి పరీక్ష కేంద్రానికి బైకులపై ఎగ్జామ్ సెంటర్ వరకు వదిలారు. ఈ కార్యక్రమంలో యువక మండలి అధ్యక్షుడు రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, ఉపాధ్యక్షులు అంజప్ప, రవికుమార్, శేఖర్ నరేష్ ,చంటి , కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. యువక మండలి సభ్యులను విద్యార్థులు, విద్యార్థినుల తల్లిదండ్రులు అభినందించారు.

అందరూ సమానమే : ఎమ్మెల్యే

- ఘనంగా బసవేశ్వర జయంతి

నారాయణపేట టౌన్ : సమాజంలో కుల, వర్ణ లింగ బేధాలు లేవని అందరూ సమానమేనని గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే బసవేశ్వరుడు చాటి చెప్పారని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బసవజయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో బసవేశ్వ రుడు (1134-1196) ఒకరని అన్నారు. సమాజంలో కుల వ్యవస్థ,వర్ణ భేదాలు, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు అని అన్నారు. లింగయ్య ధర్మం స్థాపించారని అన్నారు. బసవేశ్వర జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని అన్నారు. బసవేశ్వరుడిని వివిధ పేర్లతో బసవన్న, బసవుడు, విశ్వగురు అని పిలుస్తారు అని పేర్కొ న్నారు. అదనపు కలెక్టర్ మాయాంక్ మిఠల్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని భాగ్యవాడి బసవేశ్వరుడి జన్మస్థలం అని మాది రాజు మాదా ంబ తల్లిదండ్రులకు జన్మించారని అన్నారు. చిన్న వయసు లోనే సేవపురాణ గాథలను అభ్యసించి ఉపనయనం చేస్తున్న తల్లిదండ్రులను వదిలి కూడల సంఘమా అనే పు ణ్యక్షేత్రం దగ్గరకు చేరి అక్కడ ఉన్న సంగమేశ్వరుడిని నిష్టతో ధ్యానించాడని వివరించారు.12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించిన బిల్యాని కొలువులో చిన్న ఉద్యోగిగా చేరి అతని బంఢాగారానికి ప్రధాన అధికారి బండారి బసవు డుగా ఖ్యాతి పొందారని అన్నారు. బసవేశ్వరు డు బోధి ంచిన సంప్రదాయమే అనంతర కాలంలో లింగాయత్ ధర్మంగా స్థిరపడిందని,పాల్కురికి సోమనాథుడు తెలుగులో బసవ పురాణం రాశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి కృష్ణమా చారి ఎస్సీ సంక్షేమ అధికారి కన్యాకుమారి, మున్సిపల్ చైర్ పర్సన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



ఊట్కూరులో..



నారాయణపేటలో..

ఆలయంలో ఎస్పీ ప్రత్యేక పూజలు..

బసవ జయంతిని పురస్కరించుకుని.. జిల్లా కేంద్రంలోని సరాఫ్ బజార్లోని బసవేశ్వర స్వామి ఆలయంలో నారాయణపేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరభద్ర స్వామి, బసవేశ్వర స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బసవేశ్వరస్వామి సమాజంలో కుల, వర్ణ,లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని అన్నారు. లింగాయత్ ధర్మాన్ని స్థాపించారని అన్నారు. బోధనలోని సమదృష్టితో అందరిని ఆకర్షించి వీరశైవ మతానికి పట్టం కట్టిన బసవేశ్వర స్వామి ఖ్యాతి కర్ణాటక ఎల్లలు దాటి తెలుగు రాష్ట్రాల లో వ్యాప్తి చెందడం జరిగిందని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ బుసయ్య స్వామి ఆధ్వర్యంలో శాలువా, జ్ఞాపికతో సన్మా నించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, సీఐ రవిబాబు ఎస్పీ సిఐ రామ్‌లాల్, ఆలయకమిటీ సభ్యులు బాలింగం, జగదీష్, సంఘంబసప్ప, జయప్రకాష్,వినోద్, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : మండల కేంద్రంలో వీరశైవ లింగయ్య ఆధ్వర్యంలో బసవేశ్వరుడి జయంతి ఘనంగా నిర్వహించారు. శివాలయము నుంచి పల్లకీ సేవా, మంగళ హారతులతో, ఇందిరాగాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వీరశైవ లింగయ్య పట్టణ అధ్యక్షుడు. జీ జగదీష్, బసంతు, వీరన్న, జగదీష్, మల్లేష్, మల్లికార్జున్, లింగాయత్ యువజన సంఘం సభ్యులు, ఎంపీటీసీ సీమ గోపాల్, రాజమూరు కొండారెడ్డి ,మోహన్ రెడ్డి , సంజనుల్ల మోహన్ రెడ్డి,గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూరులోని ఎంపీపీ ఛాంబర్‌లో బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బసవేశ్వర చిత్రపటాని పూలమాలలు వేశారు.బస్టాండ్ వద్ద బసవేశ్వర స్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి, సురేష్, పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, నాగభూషణం , జగదీష్, సురేష్, లింగం , విజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ :సమాజంలో కుల,వర్ణ, లింగ బేధాలు లేవని, అందరం సమానమేనని గత ఎనిమిది వందల సంవత్స రాల క్రితమే చాటి చెప్పారని రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ అన్నారు.ఆదివారం బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని ధన్వాడ మండలంలో పూలా మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వర జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏ లలిత, రాజేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

ధరూరు : బసవేశ్వర జయంతి పురస్కరించుకొని మం డల కేంద్రంలోని శివాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రేమతత్వం, సమతత్వం, బసవతత్వం ప్రబోధించిన మహాత్మకు బసవేశ్వర జయంతి సందర్భంగా ఇవే నమస్సుమాంజలి తెలిపారు. గ్రామ పెద్దలు రంగారెడ్డి, బీ.రంగన్న, రాజారెడ్డి, లింగారెడ్డి, భీంరెడ్డి, విక్ర సింహారెడ్డి, చిరు,బాలరాజు నాయుడు , భాస్కర్‌రెడ్డి, రవి, రాజు, అనిల్, బ్రహ్మానందం రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మల్లి స్వామి, సత్తన్న, శ్రీకాంత్, నీరజ్ పాల్గొన్నారు.



ధన్వాడలో..



నారాయణపేటలో..



ధరూర్‌లో..



మరికల్‌లో..

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈటెల దిష్టిబొమ్మ దహనం



మరికల్ : యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు.. ఆదివారం మరికల్ మండలకేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు గొల్ల కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, గొల్ల కృష్ణయ్య , మరికల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీ. అంజి రెడ్డి , పెంట మీది సత్యన్న , గొల్ల రాజు, వార్డు మెంబర్ కప్పే నాగరాజు, జే. మల్లేష్, దండు లక్ష్మయ్య, కే. మహేష్, పుసల్ పహాడ్ మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గన్నారు.

జార్జిరెడ్డి ఆశయాలను కొనసాగించాలి

- పీడీఎస్‌యూ మాజీ జిల్లా అధ్యక్షులు గంజిపేట రాజు



ధరూర్ : జార్జిరెడ్డి ఆశయాలను కొనసాగించాలని పీడీఎస్‌యూ మాజీ జిల్లా అధ్యక్షులు గంజిపేట రాజు అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ వద్ద పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో "అతడు జీవిస్తాడు, 50 ఏళ్ల జార్జి అమరత్వంలో పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రచురించిన జార్జిరెడ్డి పుస్తకావిష్కరణ పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ పాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పీడీఎస్‌యూ మాజీ జిల్లా అధ్యక్షులు గంజిపేట రాజు హాజరై మాట్లాడారు. మరణం అందరికీ వస్తుంది..అందులో కొందరే మరణించి కూడా ఎల్లకాలం జీవించి ఉంటారన్నారు. జార్జిరెడ్డి మరణం హిమాలయాల కన్నా మహొన్నతమైనదన్నారు.జార్జిరెడ్డి మరణించి 51 సంవత్సరాలు గడుస్తున్నా నిత్య చైతన్య స్ఫూర్తిలా.. మండే అగ్ని పర్వతములా జార్జి ఆలోచనలు ఆశయాలు విద్యార్థుల హృదయాల్లో సజీవంగానే ఉంటాయన్నారు. భూస్వామ్య విధానాన్ని, దోపిడీ , పీడనాలను మట్టుబెట్టాలని ఆయన భావించారని పేర్కొన్నారు. దోపిడీ వ్యవస్థను కూల్చాలన్నాడని పేర్కొన్నారు. మతోన్మాద గుం డాల అరాచకాలకు అడ్డుపడగా ఇది ఓర్వ లేని ఫాసిస్టు మూకలు జార్జిరెడ్డిని హత్యచేశారని అన్నారు. ఏప్రిల్ 14 నాటికి జార్జి అమరుడై 51 ఏళ్లు గడుస్తున్న సందర్భంగా ఆ అమర వీరుడ్ని స్మరించుకుంటూ ఆయన అందించిన "జీనా హైతో మర్నా సీఖో , కదం కదం ఫర్ లాడనా సీఖో " నినాదంతో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 2020 నూతన జాతీయ విద్యావిధానానికి వ్యతిరేకంగా,ప్రైవేట్ యూనివర్సిటీ లకు , విదేశీ యూనివర్సిటీ లకు వ్యతిరేకంగా , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి , ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను తీవ్రతరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలేష్, మన్యం, రాజు కుమార్, తిర్మల్, మనోహర్, వెంకటేష్, ప్రవీణ్, సురేందర్, నితిన్, పూర్వ విద్యార్థులు శ్యామ్, భరత్ పాల్గొన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- వైఎస్సార్ టీపీ జోగులాంబ గద్వాల జిల్లా ఇన్‌చార్జి ఆతుకూరి రెహమాన్



ధరూర్ : ఐకేపీ వీవోఏలను సర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వైఎస్సార్ టీపీ జోగు లాంబ గద్వాల జిల్లా ఇన్‌చార్జి ఆతుకూరి రెహమాన్ డిమాండ్ చేశారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రం లో జిల్లా సమైక్య వద్ద ఐకేపీ వీఓఏలు చేస్తున్న సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వీవోఏలుగా పనిచేస్తున్న18000 కుటుంబాలకు 2014 ఎన్నికల ముందు ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి 9 సంవత్సరాలు గడిచిన నిమ్మకు నీరెత్తి నట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ వీఓఏలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేకుండా, కనీస వేతనం లేకుండా, గుర్తింపు లేకుండా, ఆరోగ్య బీమా సౌ కర్యం లేకుండా సేవలందిస్తున్న వీవోఏపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు సరైంది కాదన్నారు. వెంటనే వారిని చర్చలకు పిలవాలని లేని పక్షంలో వైఎస్సార్ టీపీ వీవోఏ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయనహెచ్చరించారు.

రేపటి నుంచి విద్యుత్ కార్మికుల సమ్మె

ఉండవెల్లి : విద్యుత్ శాఖలో సబ్ స్టేషన్ ఆపరేటర్లు , హెచ్ ఆర్టిజన్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి (మంగళవారం) సమ్మెలో పాల్గొంటున్నట్లు యూనియన్ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ శాఖ ఆపరేటర్లు జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు అందరూ పై విషయాన్ని గమనించి విద్యుత్ సరఫర్ లో ఏ విధమైన అంతరాయాలు ఉన్నచో ఎవరైనా వ్యక్తులు విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర ఊర్లో ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద విద్యుత్‌లైన్‌ల వద్ద ఏ విధమైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే ఫొటోస్ స్కాన్ చేసి మెసేజ్ చేసి ఉన్నతాధికారులకు పంపాల్సిన అవసరం ఉందని తెలిపారు. పోలీస్ శాఖకు డిపార్ట్మెంట్ల అధికారులకు సమాచారం అందించి సహకరించాలని సూచించారు. సమ్మెలో పాల్గొనే వారి స్థానంలో యథా స్థానంగా స్పెషల్ డిపార్ట్మెంట్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని విద్యుత్ వినియోదారులు రైతులు సహకరించాలని కోరారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె

వీపనగండ్ల : మండలకేంద్రంలో మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట వీవోఏలు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి ఏడోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు బాలేశ్వరయ్య మాట్లాడుతూ వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేవరకు ఆందోళనలను విరమించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో వీవోఏల సంఘం ప్రధాన కార్యదర్శి నాగయ్య, కోశాధికారి షాహిన్ బేగం, వీవోఏలు, కొమ్ము రవీందర్, సత్యం ,మన్నెం గౌడ్ , రామస్వామి, నాగలక్ష్మి ,జ్యోతి, పుష్పావతి, నాగమణి పాల్గొన్నారు.

చైర్మన్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ చైర్మన్ దంపతులు బీ.ఎస్.కళావతి,కేశవ్‌ల పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం వారి స్వగృహంలో బీఆర్ఎస్ నాయకులు చైర్మన్ దంపతులకు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. మీ దాంపత్యం జీవితం సుఖసంతోషాలతో సాగాలని, భవిష్యత్‌లో ఇలాంటి పెళ్లిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ యూసుఫ్, జములమ్మ, ఆలయ కమిటీ డైరెక్టర్ కమ్మరిరాము, పట్టణ టైలర్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ హనీఫ్ ఖైర్, బీఆర్ఎస్ నాయకులు రంజిత్ కుమార్, భగీరథవంశీ, కే.బీచుపల్లి , జమాన్ సింగ్, గోనెగండ్ల జగదీష్ , వడ్డేకృష్ణ, వీరేష్, నర్సింహా, పరుశరామ్, రామకృష్ణ , రాజు , రవి ఉపేంద్ర, అహ్మద్, మహమ్మద్ , యూత్ సభ్యులు మహమ్మద్ ఆరీఫ్ , సైఫుల్లా యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో.. మాజీ మంత్రి జూపల్లి



వీపనగండ్ల : మండలంలోని సంగినేనిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ జయమ్మధనుంజయ్ ఆహ్వానం మేరకు.. వారి మనవడు జక్స్ పుట్టినరోజు వేడుకలకు ఆదివారం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై జక్స్‌కు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆయన వెంబడి కొల్లాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఉమ్మడి మండలం మాజీ జెడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్ , కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచ్పల్లి యాదవ్, చిన్నంబాయి రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు తేజరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి అనుచరులు వడ్డేమాన్ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : సీఐటీయూ



కందనూలు: మల్టీ పర్పస్ పేరుతో గ్రామపంచాయతీ కార్మికులను వెట్టి చాకిరి చేపించుకుంటున్నారని ప్రమాదాలలో చాలామంది కార్మికులు చనిపోతున్నారని వారికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు సమా వేశంలో ఆయన మాట్లాడారు.. గ్రామపంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ పేరుతో ఒక్కరితోనే వివిధ రకాల పనులు చేయించుకోవడంతో వారికి రాని పనులుకు పంపించడంతో ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అందులో భాగంగానే నిన్న ఖమ్మం జిల్లాలో భూక్యవెంకటేష్ విద్యుదా ఘాతానికి గురై మృ తిచెందారని అన్నారు. మల్టీపర్పస్ విధానం ద్వారా కార్మికులు తీవ్ర పనిఒత్తిడికి లోనవుతున్నారని పనిభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వేతనం పెంచమంటే నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు, రామయ్య కో-శాధికారి అశోక్ పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

విద్యుదాఘాతంతో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎంపీ పోతుగంటి రాములు ఆదివారం భరోసా ఇచ్చారు. మండలంలోని గణపురం గ్రామానికి చెందిన బొడ్డు పల్లిరాములు అనే రైతు వారంరోజుల క్రితం విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఆదివారం ఎంపీ రాములు బాధిత కుటుంబసభ్యులను పరా మర్శిం చి ఆర్థిక సహాయం చేశారు. ప్రభుత్వపరంగా కుటుంబాన్ని ఆదుకుం టామని హామీ ఇచ్చారు. సర్పంచ్ సేవ్య నాయక్, పరుశరాములు పాల్గొన్నారు.

అంబేద్కర్ జాతరను జయప్రదం చేయండి



నవతెలంగాణ- కందనూలు

మే 10న జిల్లా కేంద్రంలో జరిగే పూలే అంబేద్కర్ జాతరను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే కుట్ర దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ దేశంలో మనుధర్మ సిద్ధాంతాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్న మనువాదుల ఆటసాగనివ్వమని వారు అన్నారు. బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లోనే దళిత, గిరిజనులపై తీవ్రమైన దాడులు చేస్తున్నారని అన్నారు. కేవీపీ ఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, జిల్లా నాయకులు శివకుమార్, సత్యం, భాస్కర్ పాల్గొన్నారు.

25న నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ఏప్రిల్ 25న నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని నియోజకవర్గ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బోడుప్ప నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని కోరారు.

బాధితుడికి పరామర్శ



నవ తెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన సర్పంచ్ వెంకటేశ్వరరావు తండ్రి జంగారావు, వార్డు సభ్యుడు విష్ణులు ఇటివల అనారోగ్యానికి గురై హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కొట్ర గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న జంగారావును పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జంగా రావు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని శేష జీవితంలో పిల్లలు తల్లిదండ్రులను దగ్గర నుండి చూసుకోవాలని సూచించారు. ఎమెల్సీ వెంట టిఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

మేడే సన్నాహక సమావేశం

నవతెలంగాణ- రాజాపూర్:

మండల కేంద్రంలో మేడే సన్నా హక సమావేశం రాము లు అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ కార్యక్ర మం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ పాల్గొని మాట్లాడుతూ.. మేడే వారోత్సవాలు ఏడు రోజుల పాటు నిర్వహిం చాలన్నారు. ప్రతి కార్మికుల అడ్డాల దగ్గర జెండాలు ఎగురవేయాలని, పారిశ్రా మిక ప్రాంతంలో పరిశ్రమల వద్ద సీఐటీయూ జెండా ఎగురవేయాలని నిర్ణ యించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మికులను బా నిసలు మార్చే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చికాగో అమర వీరుల స్ఫూర్తిగా మరో ఉద్యమం చేయడానికి కార్మికులను సిద్ధం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన త ర్వాత కనీస వేతనం రోజుకు 178 రూపాయలు చేయడం అంటేనే కార్మికుల ను మోసం చేయడమేనని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభు త్వం కార్మికులకు 44 చట్టాలు ఉంటే వాటిని నాలుగు కోడ్‌లుగా చేసి కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా చట్టాల ను మా రుస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. మే డే ను స్ఫూర్తిగా తీసుకొని పోరాటాలకు కార్మికులను సిద్ధం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని కార్మి కుల్లో చైతన్యం నింపి పరిశ్రమల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా హమాలీలు, అంగన్వాడీలు, ఆశాలు అనేక ఇబ్బందులకు గురవుతూ పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ సంఘం అధ్యక్షుడు రాములు, ఆంజనేయులు, శేఖర్, చెన్నయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

జెడ్పీ ఉన్నత పాఠశాల 1992-93 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనం గా నిర్వహించారు. ముప్పై ఏళ్ల తర్వాత మళ్లీ వీరంతా చిన్ననాటి మ ధుర క్షణాలను, తీపి గుర్తులను మరోసారి మిత్రులంతా ఒకే చోట కలుసుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఒకరినొకరు పలుకరించుకుని ఉల్లాసంగా గడిపారు. దా దాపు 50మంది పూర్వ విద్యార్థులు సమావేశమై సందడి ఆనందాన్ని పం చుకున్నారు. తరగతి గదుల్లోని ఆనాటి జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. తమకు పాఠాలు నేర్పించిన గురువులు ఎస్. బాలస్వామి, విశ్వేశ్వర్‌రెడ్డి, పా పిరెడ్డిను పూలమలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో నాగ శేషు, భాస్కర్, వెంకటేష్, స్టార్‌రాజు, తుపాకుల వెంకటేష్, నరసింహ, చంద్రకళ, కృష్ణవేణి, ఉషారాణి, శారద, కిరణ్ గౌడ్, రాజేశ్వరి, మ ణెమ్మ రాధ, శోభారాణి, శంకర్, మంజుల, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వరుడి బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం



- జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి

నవతెలంగాణ- కందనూలు

మహాత్మా బసవేశ్వర ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి పిలుపునిచ్చారు. కుల రహిత సమాజ స్థాపనకు కృషి చేసిన వ్యక్తి బసవేశ్వరుడని కొనియా డారు. దానం, ధర్మం, సమ సమాజం కోసం పాటుపడిన సామాజిక వేత్త అని ఆమె అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో బసవేశ్వర జయంతిని అధి కారికంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బసవేశ్వ రుడిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బసవేశ్వరుడి బోధనలు ఎప్పటికీ ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు. బసవేశ్వరుని సేవలు, 11వ శతాబ్దంలోనే కుల, మత, వర్ణ, వర్గ, స్త్రీ పురుష బేధం లేకుండా సమానత్వాన్ని చాటుకున్నాడని ఆమె కొనియా డారు. పని ప్రత్యక్ష దైవంగా భావించిన మహ నీయుడని, ఆడ మగ సమానమేనని ఆనాడే బసవ పార్లమెంట్లో శాసనం చేశారని ఆమె బసవేశ్వరుడు చేసిన చరిత్రను ఆమె ఈ సందర్భంగా వివరించారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ జిల్లా గౌరవ అధ్యక్షుడు కె. ఎస్ సురేష్ మాట్లా డుతూ.. బసవేశ్వర జయంతిని అధికారికంగా నిర్వహించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ బసవేశ్వర విగ్రహం, బసవ భవనాన్ని ఏర్పాటు చేయాలని ఆదివారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిని సంఘం ఆధ్వర్యంలో కలిసి కోరినట్లు తెలి పారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి శ్రీధర్ జి, జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘ గౌరవ అధ్యక్షుడు కె.ఎస్ సురేష్, అధ్యక్షు డు రవిశంకర్, కో-శాధికారి కే.రాజేష్‌కుమార్, కార్యదర్శి రవిశంకం, సంఘ పెద్ద లు సిద్దయ్య, శ్రీశైలం, బాబు, శివశంకర్ నాగభూషణం యూత్ సభ్యులు సతీష్, మల్లికార్జున్, ఎస్ రాజేష్, రాజ్ కుమార్, నరేష్ చంద్రమోహన్, వివిధ శాఖల సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌరీశంకర్, మనోహరప్రసాద్, తగరం శ్రీను, సుంకరి నిర్మలబాలరాజు, రమేష్‌రావు, అంతటిశివ, పురపాలక సంఘం సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



అచ్చంపేట రూరల్‌లో..

బొడ్రాయి ఉత్సవాల్లో ఎమ్మెల్యే మర్రి



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని పుల్లగిరిలో గ్రామస్తులు బొడ్రాయి పండుగ వారోత్సవాలను నిర్వహించారు. ఈ వారోత్సవాలకు శనివారం రాత్రి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బొడ్రాయి పండుగతోపాటు గ్రామ దేవతల పండుగలను నిర్వహించుకోవడంతో ప్రజల ఐక్యమత్యం పెరుగుతాయన్నారు. ప్రతిఒక్కరూ ఆనందోత్సవాల మధ్య ఈ పండుగలను జరుపుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామానికి కూత వేటు దూరంలో కర్వేన రిజర్వాయర్ పూర్తయితే ఈ ప్రాంతం అంతా సుభిక్షంగా మారుతుందని అన్నారు. అలాగే భూముల ధరలు ఇప్పటికే రెట్టింపు పెరిగాయన్నారు. అనంతరం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బలగం సినిమాను పార్టీ నాయకులు గ్రామస్తులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, సర్పంచ్ హర్యనాయక్, విండో అధ్యక్షుడు రాందేవ్‌రెడ్డి, కమిటీ డైరెక్టర్ రైతుబంధు అధ్యక్షుడు వెంకటస్వామి, గిరిజన నాయకులు లక్ష్మణ్‌నాయక్, లోకేష్ తదితరులు ఉన్నారు.

దళితులకు వంద శాతం సబ్సిడీ: ఎమ్మెల్యే బీరం



నవతెలంగాణ -కొల్లాపూర్

ఎస్సీ కార్పోరేషన్ నుంచి మంజూరైన సబ్సిడీ డీడీలను ఆదివారం హైదరాబాద్ తన నివాసంలో పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని మూరకొండ రాముడు , వీరపోగుల ఖాదర్ కి ఎస్సీ కార్పోరేషన్ నుంచి మంజూరైన రూ. 50,000లు వందశాతం సబ్సిడీ డీడీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతే దళితులకు సబ్సిడీ రుణాలు, ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఇలాంటివెన్నో సీఎం. కేసీఆర్ కృషితో లబ్ది చేకూరిందని అన్నారు. దళిత్ ఎంపవర్మెంట్ పథకాలు ప్రవేశపెడుతున్నరన్నారు. అర్హులైన వారందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వంద శాతం సబ్సిడీ డీడీ లు తీసుకున్న లబ్దిదారులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కౌన్సిలర్లు పొడెండ్ల సత్యం యాదవ్, పసుపుల కృష్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఆఫీసర్ విష్ణు ,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ నుంచి తేజ కన్వెన్షన్ వెళ్తున్న సమయంలో వెలమ ఫంక్షన్ హాల్ వద్ద కారు, బైక్ ఢీకొని నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన వాళ్ల శివుడు తీవ్రంగా గాయపడ్డాడు. అది చూసి వెంటనే ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కారు ఆపి అటుగా వెళ్తున్న 102 అంబులెన్స్‌న ఆపి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అతడికి మెరుగైన వైద్యచికిత్స చేయాలని డాక్టర్స్‌కు ఫోన్‌చేసి తెలి పారు. తలకు బలమైన గాయాలు కావడంతో జిల్లా ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్ తరలించినట్లు డాక్టర్లు తెలిపారు



ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చత్రు నాయక్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

కాంగ్రెస్ పార్టీ, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని, ఖబర్దార్ ఈటల రాజేంద్ర అంటూ అచ్చంపేట యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపుమేరకు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చత్రు నాయక్, యూత్ కాంగ్రెస్ స్పోర్ట్స్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ పెద్దల మెప్పు కోసం ఈటెల రాజేందర్ తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం, పార్టీ మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడితే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టడమేకాక రాష్ట్రంలో ఎక్కడ ఈటల రాజేందర్‌ను తిరగనివ్వమని హెచ్చరించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీకి రూ. 25 కోట్లు ఇచ్చారని ఈటల రాజేందర్ తప్పుడు ఆరోపణ చేయడం తగదని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కాంగ్రెస్‌పై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేయడంతో తమ పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. టీఆర్ఎస్ నుంచి తాము ఒక రూపాయి తీసుకోలేదని తమ నాయకుడు రేవంత్‌రెడ్డి శనివారం సాయంత్రం శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి టెంపుల్ వద్ద ప్రమాణం చేశారని తెలిపారు. ఈటెల రాజేందర్ చేసిన అసత్య ఆరోపణలను సీరియస్గా తీసుకున్న తెలంగాణ యూత్ కాంగ్రెస్ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో దిష్టిబొమ్మ దహనం నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్, జిల్లా ఉపాధ్యక్షుడు రేణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు కృష్ణానాయక్, మహబూబ్ అలీ, అంజి, పట్టణ యూత్ అధ్యక్షుడు మహేష్, యూత్ నాయకులు గణేష్, వినోద్, ఖాజా, రాజేందర్, యాదగిరి, యాదయ్య, రఫీ, ప్రణయ, కిట్టు, పాల్గొన్నారు.

కొల్లాపూర్: యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి జిల్లా అధ్యక్షుడు కొడిదెల రాము ఆదేశాల మేరకు, కొల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఈటెల రాజేంద్ర దిష్టిబొమ్మను పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డిపై కారు కుతలు కుసే బీజేపీని పార్టీని తెలంగాణ రాష్ట్రంలో బొంద పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్‌యాదవ్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కురుమయ్య, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వరుడు, టీపీసీసీ మహిళలు కార్యదర్శి కటమోని తిరుపతమ్మగౌడ్, బ్లాక్ అధ్యక్షుడు రాముయాదవ్, టౌన్ అధ్యక్షుడు కాంతారావ్, కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య, శివనందం, వెంకటస్వామి తదితరుల పాల్గొన్నారు.



అచ్చంపేట రూరల్‌లో..



కొల్లాపూర్‌లో..

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

- 3సెంటర్లలో856 మంది హాజరు56మంది గైర్హాజరు
- ప్రిన్సిపాల్ కె సాయిలత



నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కె సాయిలత తెలిపారు. మండల కేంద్రంలో మొత్తం మూడు సెంటర్లను ఏర్పాటు చేయగా 912 మంది విద్యార్థులకుగాను 856మంది విద్యార్థులు హాజరు కాగా 56మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వారు తెలిపారు. గురుకుల బాలికల పాఠశాలలో 432మంది విద్యార్థులకు గాను409 విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారని 23మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వారు తెలిపారు. అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో240మంది విద్యార్థులకు గాను222 మంది విద్యార్థులు హాజరు కాగా18మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో240 విద్యార్థులకు గాను225 మంది విద్యార్థులు హాజరు కాగా 15మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వారు తెలిపారు. మూడు సెంటర్లు కలిపి 93.85 శాతం హాజరైనట్లు వారు తెలిపారు. పరీక్షకు సహకరించిన అన్ని శాఖలవారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన జిల్లా సమీకృత కార్యాలయ పనుల పరిశీలన



నవ తెలంగాణ -కంద నూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మహేంద్రనాథ్ చౌరస్తా (కొల్లాపూర్ చౌరస్తా) దగ్గర కొత్తగా నిర్మించిన నూతన జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యలయం పనుల ను ఆదివారం ఆర్ అండ్ బి అధికారులతో కలసి పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్కడ జరుగుతున్న పనులను సదరు కాంట్రాక్టర్స్ అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలో ముఖ్యమంత్రి నాగర్‌కర్నూల్‌లో పర్యటించి ప్రారంభించనున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు న్యాయవాదికి సన్మానం



పెద్దకొత్తపల్లి : సుప్రీంకోర్టు న్యాయవాది, తెలంగాణ హైకోర్టులోఎక్సైజ్ శాఖ ప్రభుత్వప్లీడర్ అయినా బీఎల్ పాండును స్థానిక పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా పెద్దకొత్తపల్లి ఎస్సై రాము శాలువాతో సన్మానించారు. అదేవిధంగా పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామ వాసి అయిన బీఎల్ పాండు మొదటిసారిగా గ్రామానికి వచ్చిన సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్, ముష్టిపల్లి గ్రామ వాసులు బీఎల్ పాండును శాలువాలతో సన్మానించారు.

గోపాల్ రెడ్డి పోరాటం ఆదర్శం

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ కుదుబ్

నవ తెలంగాణ- ఆత్మకూరు



జనం కోసం గోపాల్ రెడ్డి పోరాటం ఆదర్శణీయం అని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ కుదుబ్, కార్యదర్శి సభ్యులు మల్లేష్ కొనియాడారు. ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో అమరచింత మండలం కొంకల వానిపల్లిలో ఆయన స్మారక స్థూపం వద్ద ఏడో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆయన పోరాట ఫలితంగా గ్రా మంలో 15 మందికి ప్రభుత్వం భూమీ పట్టాలు వచ్చాయని , పలువురికి ఇళ్ల స్థలాలు దక్కాయన్నారు. వార్డు మెంబర్‌గా ప్రజలకు సేవలు చేశారన్నారు. కొనసాగింపుగా భార్య వార్డ్ మెంబర్‌గా గెలిచి పనిచేస్తున్నారని అన్నారు. ప్రజల కోసం పని చేసే వారు ప్రజల గుండెల్లో ఉంటారన్నారు. కమ్యూనిస్టుగా ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజి ,కృష్ణయ్య, బాలరాజు, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠం భూమిని కాపాడాలంటూ అర్ధ నగ్న ప్రదర్శన

పెబ్బేరు: మండలంలోని గుమ్మడం గ్రామంలో గ్రామ కంఠం స్థలాన్ని కాపాడాలని గుమ్మడం గ్రామ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం అర్ధ నగ్న ప్రదర్శన చేసినట్లు గ్రామ జేఏసీ చైర్మన్ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ విద్యా వంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ తాహసీల్దార్ కార్యాలయంలో భూ రికార్డులను తారుమారు చేసి గ్రామ కంఠం భూమి ఎకర :11గుంటలు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టినరని ఆరోపించారు. ధరణి మాయాజాలంతో గ్రామ కంఠన్ని మాయం చేశారని పేర్కొన్నారు. ఒక్క ఎకరా 11 గంటల భూమిని ప్రైవేటు వ్యక్తుల చేతులు మారడానికి కారణమైన తాహసీల్దార్, అప్పటి రెవెన్యూ ఇన్స్పెక్టర్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అట్టి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరారు. గ్రామ కంఠస్థలాన్ని గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేసి స్వాధీనపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మద్రాస్ వెంకటయ్య నాయుడు, ఆంజనేయులు మహారాజ్, గుడిసె శాంతయ్య, విష్ణు నాయుడు, కంట్రోల్ కృష్ణయ్య, బాబు, మూర్తి, మురళి, గణేష్, ఉపేందర్, నరేందర్, కిరణ్, మహేష్ ,నందు, రత్నాకర్ సురేష్, శ్రీకాంత్ మొదలైన గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

